సాక్షి

పార్వతీపురం మన్యం

మంగళవారం । 5 । సెప్టెంబర్ । 2023



వినతుల పరిష్కారమే లక్ష్యం

జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వచ్చే వినతులను మరింత మెరుగ్గా పరిష్కరించాలని కలెక్టర్ నిషాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు.

-IIలో



విజిలెన్స్ దాడులు

పాలకొండ మండలం అట్టలి గ్రామ సమీపంలోని కొండ కంకరను నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్నట్టు అందిన సమాచారంతో విజిలెన్స్ అధికారులు దాడిచేశారు.

-IIలో

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయినిగా శైలజ



సీతానగరం: మండలంలోని జోగింపేట కేజీబీవీ బాలికల విద్యాలయంలో సైన్స్ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న శైలజ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయినిగా ఎంపికై నట్టు ఎస్‌ఓ సంధ్య తెలిపారు. శైలజను సహచర ఉపాధ్యాయులు అభినందించారు.



గుమ్మలక్ష్మీపురం మండలం మూలబిన్నిడి గ్రామంలో సీతాఫల క్రయ, విక్రయాలు

● గిరిజనం ఇంట సీతాఫలం సిరి

సీతాఫలం పంట గిరిజన రైతులకు సిరులు కురిపిస్తోంది. పంట సాగుకు ప్రకృతి అనుకూలించడంతో దిగుబడులు పెరిగాయి. ఏజెన్సీలో ఏ గ్రామంలో చూసినా సీతాఫలాలే కనిపిస్తున్నాయి. గుమ్మలక్ష్మీపురం మండలంలోని రాయగడజమ్ము, మంత్రజోల, పెంగవ, గడవంకధార, బాతుగుడబ, పాములగీసాడ, బయ్యాడ, మూలబిన్నిడి, కొండబిన్నిడి, చాపరాయి బిన్నిడి, దేరువాడ, కున, లాడ, వనకాబడి, తోట, గోరటి, ఓడ్రుబంగి, కప్పకళ్లు, దేరుగండ, వాడబాయి, వంగర, కీసరి, డోలుకోన, సీతంపేట తదితర గ్రామాల్లో సీతాఫలాలు విరివిగా లభిస్తున్నాయి. మైదాన ప్రాంత వ్యాపారులు వచ్చి కావిడ పండ్లను రూ.600కు కొనుగోలు చేస్తున్నట్టు గిరిజన రైతులు చెబుతున్నారు. - గుమ్మలక్ష్మీపురం/సీతంపేట



సీతంపేట వారపు సంతలో వ్యాపారులు కొనుగోలు చేసిన సీతాఫలాలు

న్యూస్‌రీల్

పక్కాగా ఓటరు జాబితా



వీడియోకాన్ఫరెన్సులో పాల్గొన్న కలెక్టర్ నిషాంత్‌కుమార్, జిల్లా అధికారులు

పార్వతీపురం: ఇంటింటి ఓటర్ల సర్వేలో భాగంగా తప్పులులేని ఓటరు జాబితా రూపొందించాలని ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా అన్నారు. ఓటరు జాబితా తయారీపై కలెక్టర్లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామాలను విడిచిపెట్టి శాశ్వతంగా వలస వెళ్లినవారు, మృతి చెందినవారు, డూప్లికేట్ ఎంట్రీ తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఓటర్లు తొలగించే కార్యక్రమం వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ నెల 7వ తేదీ నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ నిషాంత్‌కుమార్, జేసీ ఆర్.గోవిందరావు, పార్వతీపురం ఐటీడీఏ పీఓ సి.విష్ణుచరణ్, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్‌కమర్, డీఆర్వో జె.వెంకటరావు, ఆర్డీఓ కె.హేమలత పాల్గొన్నారు.

తలనీలాల వేలం రూ.33.15 లక్షలకు ఖరారు




బహిరంగ వేలం నిర్వహిస్తున్న రామతీర్థం దేవస్థానం అధికారులు

నెల్లిమర్ల రూరల్: పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థం సీతారామస్వామి దేవస్థానంలో తలనీలాలు, నిత్యావసర సరుకులు, కొబ్బరి చెక్కలు, పార్కింగ్ తదితర వాటికి సోమవారం నిర్వహించిన టెండర్ కం బహిరంగ వేలం ప్రక్రియ పూర్తయింది. దేవదాయశాఖ పర్యవేక్షణాధికారి పి.వి.లక్ష్మి ఆధ్వర్యంలో ముందుగా టెండర్లు నిర్వహించి అనంతరం వేలం పాటను ప్రారంభించారు. తలనీలాలు సేకరించేందుకు గుంటూరు జిల్లాకు చెందిన మేదర ఏడుకొండలు రూ.33,15,000, కొబ్బరి చెక్కల సేకరించేందుకు, కాకినాడకు చెందిన గింజల హరీష్ రూ.13,10,000కు దక్కించుకున్నారు. స్వామి వారి ప్రసాదాల తయారీకు అవసరమైన నిత్యావసర దినుసుల సరఫరాకు రణస్థలం మండలానికి చెందిన రాఘువేంద్ర తక్కువ ధరకు కోట్ చేశారు. పార్కింగ్ స్టాండ్ నిర్వహణను జగ్గరాజుపేటకు చెందిన కల్యాణపు రమణ దక్కించుకున్నారు. నిత్యాన్నదానానికి కూరగాయలు సరఫరా చేసేందుకు విజయనగరం, గుర్లకు చెందిన రాజబాబు, శనపతి శ్రీనివాసరావు వేలంలో దక్కించుకున్నారు. ఏడాది కాలానికి టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించినట్టు ఈఓ కిషోర్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్షమాపణలు చెప్పకుంటే కేసులు పెడతాం

సాలూరు: ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పీడిక రాజన్నదొరపై తప్పుడు ఆరోపణలు చేసిన టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు దారునాయిక్ తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని గిరిజన ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ముప్పల ఆదయ్య, సింగారపు ఈశ్వరరావు, మధుసూదనరావు, వరప్రసాద్, లింగాల దుర్గా సింహాచం, మజ్జి అప్పారావు తదితరులు డిమాండ్ చేశారు. సాలూరు పట్టణం, మండలంలో వేర్వేరుగా వారు మాట్లాడుతూ, గిరిజన గురుకుల విద్యాసంస్థలు, ట్రైకార్ రుణాల్లో రాజన్నదొర అవినీతికి పాల్పడ్డారంటూ తప్పుడు ఆరోపణలు చేసిన దారునాయిక్ రెండురోజుల్లోగా ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. లేదంటే పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. పరువునష్టం దావా వేయాలని రాజన్నదొరను కోరుతామన్నారు. అవినీతి రహితుడిగా, ప్రజాశ్రేయస్సే తప్ప తన శ్రేయస్సు కోసం ఆలోచించని నేతగా పేరున్న రాజన్నదొర వ్యక్తిత్వం ప్రజలందరికీ తెలుసన్నారు.



గురుపూజోత్సవానికి వేళాయె



- నేడు ఉపాధ్యాయ దినోత్సవం
- ఉపాధ్యాయ అవార్డుల ప్రదానం
- రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా నలుగురి ఎంపిక
- జిల్లా అవార్డులకు 68 మంది ఉపాధ్యాయులు

పార్వతీపురంటౌన్: గురుపూజోత్సవానికి వేళయింది. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన వారిని పార్వతీపురం 'సి' కన్వెన్షన్‌లో మంగళవారం సత్కరించనున్నారు. ఉదయం 9.30 గంటలకు అవార్డుల ప్రదానోత్సవం ప్రారంభమవుతుందని డీఈఓ ఎన్.ప్రేమ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కలెక్టర్, జిల్లాస్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. జిల్లాలో అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయుల జాబితాను విడుదల చేశారు.

68 మంది ఎంపిక

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా 68 మందిని జిల్లా విద్యాశాఖ ఎంపిక చేసింది. ఇందులో గ్రేడ్-2 హెచ్‌ఎంలు 10మంది, జూనియర్ లెక్చరర్లు ఇద్దరు, స్కూల్ అసిస్టెంట్లు 20మంది, సెకెండరీ గ్రేడ్ టీచర్లు 30మంది, పీఈటీలు ఇద్దరు, సెంటా ద్వారా ఎంపికైన టీచర్లు నలుగురు ఉన్నారు.

ఉత్తమ గురువులు వీరే..

సెకెండరీ గ్రేడ్ హెచ్‌ఎంలు...

ఎస్‌ఎల్ పాత్రుడు (జెడ్పీహెచ్‌ఎస్, గరుగుబిల్లి), సీహెచ్.శ్రీరంజని (ఎస్ఓ, కేజీబీవీ, జి.ఎల్.పురం), కె.ముత్యాలు (జెడ్పీహెచ్‌ఎస్, చినమేరంగి) జె.జ్యోతి (ఏపీటీడబ్ల్యూహెచ్‌ఎస్, కొమరాడ), డి.లక్ష్మణరావు (ఏపీటీడబ్ల్యూఆర్‌ఎస్, కొమరాడ), జి.రేణుకాదేవి (జెడ్పీహెచ్‌ఎస్,పాలకొండ), సీహెచ్ గోవిందరావు (ఏటీడబ్ల్యూహెచ్‌ఎస్, జోకిశీల) వై.అప్పల నాయుడు (కేపీఎంహెచ్‌ఎస్, కొత్తవలస), కె.సుబ్బారావు (జీటీడబ్ల్యూహెచ్‌ఎస్, దోనుబాయి), జి.రవిప్రశాద్ (జెడ్పీహెచ్‌ఎస్, నీలానగరం)

స్కూల్ అసిస్టెంట్లు..

ఎస్ సాంబమూర్తి (ఎంపీపీపీఎస్, పెదపెంకి), కె.విజయ (జెడ్పీహెచ్‌ఎస్, భామిని), ఎస్.రాము నాయుడు (ఏపీఎంఎస్, భామిని), జి.రాజు (జెడ్పీహెచ్‌ఎస్, తోటపల్లి), బి.ఎస్.కె.సంజీవి(జీపీఎస్, మూలబిన్నిడి), ఎం.పార్వతి (ఏటీడబ్ల్యూహెచ్‌ఎస్, పి.ఆమిటి), ఎస్.స్వాతి (ఏటీడబ్ల్యూహెచ్‌ఎస్, రేగిడి), కె.మురళీధర్ (జెడ్పీహెచ్‌ఎస్, బీజేపురం), పి.చంద్రమౌళీశ్వరరావు (జెడ్పీహెచ్‌ఎస్,కొటిపాం), ఎ.రామకృష్ణ(జెడ్పీహెచ్‌ఎస్, కురుపాం), ఎం.శ్రీనివాసరావు (ఏటీడబ్ల్యూహెచ్‌ఎస్, వై.ఎస్.వలస), కె.శంకరరావు (జెడ్పీహెచ్‌ఎస్, పాంచాలి), జీపీ నాయుడు (ఎంపీయూపీఎస్ వెంకంపేట), కె.వి.సత్యనారాయణ (జీహెచ్‌ఎస్, సాలూరు), కె.వి.శారదాదేవి (ఏటీడబ్ల్యూహెచ్‌ఎస్, కొత్తవలస), ఎల్.జె సన్యాసి (ఏటీడబ్ల్యూహెచ్‌ఎస్, మావుడి) ఎ.కామేశ్వరరావు (జీటీడబ్ల్యూఎస్, సీతంపేట), జి.రాజారావు (జెడ్పీహెచ్‌ఎస్, మరిపివలస), ఎ.కేశవరావు(జెడ్పీహెచ్‌ఎస్, బిటివాడ).

సెకెండరీ గ్రేడ్ టీచర్లు కేటగిరీలో..

వి.శ్రీరాములనాయుడు(ఎంపీయూపీఎస్,బర్లి), జె.నారాయణరావు (ఎంపీపీఎస్, పనుకువలస), ఎస్. శ్రీనివాసరావు (ఎంపీయూపీఎస్, నేరేడి), కె.భాగ్యలక్ష్మి (ఎంపీపీఎస్, పెద్దదిమిలి), జి.తవిటినాయుడు (ఎంపీపీఎస్, రావివలస), బి.మాలతి (ఎంపీపీఎస్, గరుగుబిల్లి), సి.లచ్చన్న (ఎంపీపీఎస్, సదునుగూడ), కృష్ణమూర్తి (ఎంపీపీఎస్, పెదకుదమ), ఆర్.శ్రీనివాసరావు (ఐటీడీఏ, ఆర్.ఆర్.బి.పురం), ఎస్.ఉషారాణి (ఎంపీపీఎస్, కుమ్మరిగుంట), కె.మురళి (ఎంపీపీఎస్, పెద్దపథం), టి.శాంతకుమారి (ఎంపీపీఎస్, సీతంపేట), పి.కామేశ్వరరావు (ఎంపీపీఎస్, కురుపాం), పి.సత్యవతి (ఎంపీపీఎస్,బంగారువలస), ఆర్.కృష్ణమూర్తి (ఎంపీపీఎస్, విజయరాంపురం), పి.శ్రీనివాసరావు(ఎంపీపీఎస్ మక్కువ), ఎన్.తవిటిరాజు ఎంపీపీఎస్,కద్రివలస), బి.భాస్కరరావు (ఎంపీపీఎస్,మోసూరు), టి.నాగశివాజీ (ఎంపీపీఎస్, ఎం.సింగపురం), ఎస్.శశిరేఖ (ఎంపీపీఎస్, జి.ఎం.పురం), జి.రాంబాబు(ఎంపీపీఎస్, పి.ఎస్.పురం), ఎ.దాలమ్మ (ఎంపీయూపీఎస్, పుట్బూరు), కె.పద్మావతి (ఎంపీపీఎస్, పెదబోరబంద), రాజ్యలక్ష్మి (ఎంపీపీఎస్, గుర్రపువలస), ఎస్.గణేష్ (ఎంపీపీఎస్, నవిడివలస), బి.సుశీల ఎంపీపీఎస్ వాలగడ్డ, ఆర్.ఉమామహేశ్వరరావు (ఎంపీపీఎస్, నిడగల్లు), కె.కళ్యాణి (ఎంపీపీఎస్, ఇప్పలవలస), వి.రాంబాబు(ఎంపీపీఎస్, బొడ్లపాడు), వి.దేవరాజు (ఎంపీపీఎస్, ఎం.రాజపురం).

జూనియర్ లెక్చరర్లు

పాయల శంకరరావు (జి.జె.కాలేజ్, బాలురు,పాలకొండ), కె.సుధాకర్ (జీజే కాలేజ్, గుమ్మలక్ష్మీపురం)

పీఈటీలు

ఆర్.రాములు (జెడ్పీహెచ్‌ఎస్, ఎం.సింగిపురం), కె.తిరుపతిరావు (జెడ్పీహెచ్‌ఎస్, ఎమ్మార్‌నగరం)

సెంటా ద్వారా ఎంపికైన టీచర్లు

ఎస్.రామకృష్ణ (జెడ్పీహెచ్‌ఎస్ భామిని), ఎస్.సతీష్ (జెడ్పీహెచ్‌ఎస్, నీలానగరం), డొల్లక వెంకటనాయుడు (ఏటీఎంపీఎల్‌పీఎస్, దురరాజుపేట), ఐ.కృష్ణవేణి (ఏపీమోడల్ స్కూల్, మునక్కాయవలస)

పాఠశాలలకు కొత్త వంటపాత్రలు

- జిల్లాలోని 1494 పాఠశాలలకు సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు
- విద్యార్థుల సంఖ్యను బట్టి ఏ, బీ, సీ, డీ, ఈ, ఎఫ్ గ్రేడ్‌లుగా పాఠశాలల విభజన
- ఆ మేరకు పాత్రల పంపిణీ



పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాలు వండుతున్న మహిళలు

వీరఘట్టం: సర్కారుబడుల్లో మధ్యాహ్నభోజన నిర్వాహకులకు శుభవార్త. ఏళ్ల తరబడి పాత, అరకొర వంట పాత్రలలో వంటలు చేస్తున్న నిర్వాహకుల కష్టాలు కొద్దిరోజుల్లో దూరం కానున్నాయి. విద్యార్థుల సంఖ్యనుబట్టి ప్రభుత్వం కొత్త వంటపాత్రలు సమకూర్చేందుకు రంగం సిద్ధం చేసింది. పాఠశాలల్లో 'జగనన్న గోరుముద్ద'ను మరింత రుచికరంగా, సౌకర్యవంతంగా వండేందుకు వీలుగా వంటపాత్రలు సమకూర్చనుంది. పార్వతీపురం మన్యం జిల్లాలోని 1494 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలకు కొత్త వంట పాత్రలు ఇచ్చేలా సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మరికొద్ది రోజుల్లో ప్రతీ పాఠశాలకు కొత్త వంట పాత్రలు సరఫరాకానున్నాయి.

గ్రేడ్‌ల వారీగా పాఠశాలల విభజన

విద్యార్థుల సంఖ్య ఆధారంగా వంటపాత్రలు సమకూర్చేందుకు పాఠశాలలను గ్రేడ్‌లుగా జిల్లా విద్యాశాఖ అధికారులు విభజించారు. 30 మంది విద్యార్థులు లోపు ఉండే పాఠశాలలను ఏ-గ్రేడ్‌గా, 31-50 మధ్య బి-గ్రేడ్, 51-150 మధ్య సి-గ్రేడ్, 151-250 మధ్య డి-గ్రేడ్, 251-400 మధ్య విద్యార్థులుండే పాఠశాలలను ఇ-గ్రేడ్, 401 కంటే ఎక్కువ మంది విద్యార్థులుండే పాఠశాలను ఎఫ్-గ్రేడ్‌గా విభజించారు.

వంట పాత్రల పంపిణీ ఇలా...

జిల్లాలో మొత్తం 1494 పాఠశాలలకు జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా కొత్త వంట పాత్రలు అందజేస్తారు. వీటిలో 926 ఏ-గ్రేడ్ పాఠశాలలు, 268 బి-గ్రేడ్ పాఠశాలలకు 1 స్టీల్ హస్తం, 1 స్టీల్ బేసిన్, 5 కేజీలు, 8 కేజీల టబ్బు(అండాలు) ఒక్కొక్కటి, ఒక కళాయి, ఒక గరిటె చొప్పున ఇవ్వనున్నారు. 209 సి-గ్రేడ్, 37డి-గ్రేడ్ పాఠశాలలకు 1 స్టీల్ హస్తం, 1 స్టీల్ బేసిన్, 5 కేజీల, 8 కేజీలు, 17 కేజీల అండాలు ఒక్కొక్కటి, ఒక కళాయి, ఒక గరటి చొప్పున ఇవ్వనున్నారు. అలాగే, 34 ఇ-గ్రేడ్ పాఠశాలలకు, 20 ఎఫ్-గ్రేడ్ పాఠశాలలకు 2 స్టీల్ హస్తాలు, 2 స్టీల్ బేసిన్లు, 5 కేజీలు, 17 కేజీలు, 25 కేజీల అండాలు ఒక్కొక్కటి, ఒక కళాయి, ఒక గరిట చొప్పున ఇవ్వనున్నారు.

కొద్దిరోజుల్లో వంట పాత్రల పంపిణీ



జిల్లాలోని 1494 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా వంట ఏజెన్సీ మహిళలు మధ్యాహ్న భోజనాలను వండుతున్నారు. ఆయా పాఠశాలలన్నింటికీ కొత్త వంట పాత్రలు ఇచ్చేందుకు ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. మరికొద్దిరోజుల్లో వంట సామగ్రి రానుంది. వచ్చిన వెంటనే ఆయా పాఠశాలలకు కొత్త పాత్రలను అందజేస్తాం.

– ఎన్.ప్రేమ్‌కుమార్, డీఈఓ, పార్వతీపురం మన్యం జిల్లా

30 వరకు రాష్ట్రీయ పోషణ్ మాహ్

పార్వతీపురం: రాష్ట్రీయ పోషణ్‌మాహ్‌ను ఈ నెల 30 వరకు నిర్వహిస్తామని కలెక్టర్ నిషాంత్‌కుమార్ తెలిపారు. రాష్ట్రీయపోషణ్ మాహ్ కార్యక్రమ బ్యానర్‌ను కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రారంభించారు. గర్భిణులు, శిశువులు, బాలలు, కిశోర బాలికల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా రాష్ట్రీయ పోషణ్ మాహ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి పౌష్టికాహారం సిద్ధం చేసుకోవడం, చిరుధాన్యాల వినియోగం, ఉపయోగాలను తెలియజేస్తామన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి.జగన్నాథరావు, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కె.విజయగౌరి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె.రామచంద్రరావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్.ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పాలనాంశాలపై సంపూర్ణ అవగాహన అవసరం

- పంచాయతీ కార్యదర్శుల శిక్షణలో ఎస్‌ఐఆర్‌డీ డైరెక్టర్ జె.మురళీ
- జెడ్పీ సమావేశ మందిరంలో కార్యదర్శులకు రెండో దశ శిక్షణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్‌ఐఆర్‌డీ డైరెక్టర్ మురళీ

విజయనగరం రూరల్: క్షేత్రస్థాయిలో పనిచేసే గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అన్నిరకాల పరిపాలనాపరమైన అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే సమర్థవంతంగా విధులు నిర్వర్తించగలరని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శిక్షణ సంస్థ (ఏపీఎస్‌ఐఆర్‌డీ అండ్ పీఆర్) డైరెక్టర్ జె.మురళి పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు నిర్వహిస్తున్న రిఫ్రెషర్ రెండో దశ శిక్షణ జెడ్పీ సమావేశ మందిరంలో సోమవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్‌ఐఆర్‌డీ డైరెక్టర్ మురళీ ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయతీరాజ్ చట్టం, 73వ రాజ్యాంగ సవరణ, ఇతర న్యాయపరమైన అంశాలపై కార్యదర్శులకు అవగాహన కల్పించారు. జిల్లా ఆఫీస్ మాన్యువల్, ఎన్ఆర్ఈజీఎస్ లేఅవుట్ల అనుమతులు, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, స్వమిత్వ, డ్రాఫ్టింగ్ తదితర అంశాలను వివరించారు. కిందిస్థాయి నుంచి జిల్లా, ఆపై స్థాయి వరకు పరిపాలనా అంశాల్లో జరిగే మార్పులను గమనిస్తూ ఉండాలని సూచించారు. ప్రభుత్వం జారీచేసే జీఓలు, మెమో సర్క్యులర్ల గురించి తెలుసుకోవాలని హితవు పలికారు.

జెడ్పీ సీఈఓ కె.రాజ్‌కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రాజా పరిపాలనాపరమైన అంశాలపై పీపీటీ ద్వారా పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పించారు. శిక్షణలో విజయనగరం జిల్లా నుంచి 150 మంది, పార్వతీపురం మన్యం జిల్లా నుంచి 100 మంది హాజరయ్యారు.

ముగ్గురు విభిన్న ప్రతిభావంతులకు ఉద్యోగాలు



విభిన్న ప్రతిభావంతులకు ఉద్యోగాలకు సంబంధించిన ఉత్తర్వులను అందజేస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరం అర్బన్: విభిన్నప్రతిభావంతులు (దివ్యాంగులు) బ్యాక్‌లాగ్ ఉద్యోగాల ప్రక్రియలో ఉమ్మడి విజయనగరం జిల్లాకు చెందిన ముగ్గురి కి గ్రూప్-4 ఉద్యోగాలు లభించాయి. జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ కమి టీ అభ్యర్థులను ఎంపిక చేసింది. అంధుల విభాగంలో నైట్ వాచ్‌మన్‌గా ఎంపికైన సిర్లు చిన్నారావును జిల్లా పరిషత్‌కు, శారీరక ప్రతిభావంతు లు విభాగంలో ఆఫీస్ సబార్డినేట్‌గా ఎంపికైన చింతపల్లి రమణను విద్యాశాఖకు, ఏఎస్‌ఎంగా ఎంపికైన గంటల ఈశ్వరమ్మను ఆయుష్ శాఖకు కేటాయించారు. వారికి కలెక్టర్ నాగలక్ష్మి సోమవారం స్పందన కార్యక్రమంలో ఉత్తర్వుల పత్రాలను అందజేశారు.

కార్యక్రమంలో డీఆర్వో ఎం.గణపతిరావు, జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమాధికారి జీవీబీ జగదీష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఏఆర్ కానిస్టేబుల్

- రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకం
- కానిస్టేబుల్‌ను అభినందించిన ఎస్పీ విక్రాంత్‌పాటిల్



కానిస్టేబుల్ అరుణ్‌కుమార్‌ను మెడల్‌తో సత్కరిస్తున్న ఎస్పీ విక్రాంత్‌పాటిల్

పార్వతీపురంటౌన్: కాకినాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ఏఆర్ కానిస్టేబుల్ కె.అరుణ్‌కుమార్ ప్రతిభ చూపి బంగారు పతకాన్ని సొంతం చేసుకున్నారు. గౌహతిలో జరగనున్న జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు సీనియర్ విభాగంలో అర్హత సాధించారు.

ఆయనను ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 2016, 2021, 2022 సంవత్సరాల్లో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో అరుణ్‌కుమార్ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలను గెలుపొందారని తెలిపారు. 2017వ సంవత్సరంలో వెస్ట్‌బెంగాల్ ఆలిండియా స్టేట్ పోలీస్ మీట్‌లో సిల్వర్ మెడల్ సాధించారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పతకాలు సాధించి జిల్లా పోలీస్ ఖ్యాతిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు.

క్లుప్తంగా

విజిలెన్స్ దాడులు



ఘటనా స్థలంలో వివరాలు సేకరిస్తున్న విజిలెన్స్ అధికారులు

పాలకొండ రూరల్: మండలంలోని అట్టలి గ్రామ సమీపంలో గల కొండ వద్ద కంకరను నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్నట్లు అందిన సమాచారంతో విజిలెన్స్ అధికారులు సోమవారం దాడులు చేపట్టారు. ఈ క్రమంలో కంకర తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు, ఒక జేసీబీని స్వాధీనం చేసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా విజిలెన్స్ సహాయక జియాలజిస్టు ఎం.సురేష్‌కుమార్, సీఐ సతీష్‌కుమార్ తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలంలో అనుమతులు లేకుండా 2200 క్యూబిక్ మీటర్ల కంకర తరలించినట్లు గుర్తించి కేసునమోదు చేశామన్నారు. బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గో హత్యపై ఆరుగురిపై కేసు



ఆవు చర్మాన్ని చూపుతున్న బాధిత రైతు

పార్వతీపురంటౌన్: మండలంలోని బాలగుడబ గ్రామంలో గోవును చంపిన ఘటనలో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్సై సింహాచలం చెప్పారు. ఈ మేరకు సోమవారం ఆయన రూరల్ పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతూ రైతు మువ్వల తిరుపతిరావు పశువుల పాకలో ఉన్న గోవు కనబడకపోవడంతో గ్రామమంతా వెతికాడు. గ్రామ శివారులో ఉన్న జీడితోటలో ఆవుమాంసం, తోలును గమనించి తోటలో ఉన్న కొంతమంది వ్యక్తులపై అనుమానం వచ్చి ప్రశ్నించగా అంతా పరారయ్యారు. దీంతో వారిపై బాధిత రైతు ఫిర్యాదు చేయగా విచారణ చేపట్టి అనుమానం ఉన్న ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

320లీటర్ల సారా, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న సారా,వాహనాలతో ఎస్ఈబీ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది

పార్వతీపురం టౌన్: మండలంలోని అడ్డూరివలస గ్రామం వద్ద ఎస్ఈబీ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సోమవారం 320 లీటర్ల సారాతో పాటు రెండు బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ సీఐ జి.సతీష్ మాట్లాడుతూ ముందస్తు సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఒడిశా రాష్ట్రం నుంచి రెండు ద్విచక్రవాహనాలపై 320లీటర్ల సారా రవాణా చేస్తుండగా ఒక నిందితుడు వెలగాడ అభిషేక్‌ను అదుపులోకి తీసుకున్నామన్నారు. మరో నిందితుడు దేవుపల్లి అరుణ్ పరారీలో ఉన్నాడని సాధ్యమైనంత త్వరలో అదుపులోకి తీసుకుంటామని చెప్పారు. అభిషేక్‌పై కేసు నమోదుచేసి రిమాండ్ నిమిత్తం పార్వతీపురం ఎస్ఈబీ స్టేషన్‌కు తరలించామని వివరించారు. దాడుల్లో ఎస్సై రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

మరింత మెరుగ్గా సమస్యల పరిష్కారం



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

- కలెక్టర్ నాగలక్ష్మి

విజయనగరం అర్బన్: జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి వచ్చే వినతులను మరింత మెరుగ్గా పరిష్కరించాలని కలెక్టర్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. అర్జీదారులను శతశాతం సంతృప్తి పరచడం లక్ష్యంగా కృషి చేయాలని కోరారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై కలెక్టరేట్ ఆడిటోరియంలో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించి వివిధ శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న వినతులపై సమీక్షించారు. ప్రతి సమస్యను విభిన్నంగా ఆలోచించి పరి ష్కరించాలని ఈ సందర్భంగా అధికారులకు సూచిం చారు. నిర్ణీత కాలవ్యవధిలోగా సమస్యలు పరిష్కరించాలని, గడువు దాటనివ్వవద్దని స్పష్టం చేశారు.

157 వినతుల స్వీకరణ

కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమానికి మొత్తం 157 వినతులు అందాయి. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డీఆర్వో ఎం.గణపతిరావు, ఆర్డీవో ఎంవీ సూర్యకళ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సూర్యనారాయణ, సుదర్శన దొర, పద్మలత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం

విజయనగరం క్రైమ్: స్పందన ఫిర్యాదుదారులకు సత్వర న్యాయం చేయాలని జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ పేర్కొన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి, తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, చట్టపరిధిలో వారికి న్యాయం చేయాలని, ఆదేశించారు. స్పందనలో భాగంగా 26 ఫిర్యాదులను స్వీకరించారు. కార్యక్రమంలో దిశ డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎస్బీ సీఐలు కేకేవీ.విజయనాథ్, ఈ.నరసింహమూర్తి, డీసీఆర్‌బీ ఎస్సైలు వాసుదేవ్, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్

స్వచ్ఛంద సంస్థల సేవలను
సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో పార్వతి

పాచిపెంట: స్వచ్ఛంద సంస్థల సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో పార్వతి అన్నారు. ఈ మేరకు సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అర్హ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గిరిజన హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హక్కుల సాధన కోసం గిరిజనులు చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలపై కూడా గిరిజనులను చైతన్య పరచాలని సూచించారు. అర్హ్స్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ దుర్గారావు మాట్లాడుతూ అటవీ హక్కుల చట్టం సక్రమంగా అమలు కావడం లేదని గిరిజనులు సాగుచేస్తున్న పోడుకు చాలా మేరకు హక్కులు కల్పించలేదని అనంతగిరి రేంజ్ పరిధిలో పోడు భూములకు పట్టలేవ్వాలని కోరారు. సమావేశంలో రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ఉదయ్ ఆదివాసీ సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకులు పడాల తమ్మయ్య, వీరపుదొర శ్రీనివాసరావు, మజ్జి సింహాచలం ఏపీఓ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మక్కువలో సీపీఎం ధర్నా



ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

మక్కువ: మండలంలోని తూరుమామిడి గ్రామానికి చెందిన పిన్నింటి ఈశ్వరరావు దివ్యాంగుల నకిలీ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డుల్లో వయస్సు మార్పులు చేయించి పింఛన్లు ఇప్పిస్తానని అమాయక ప్రజలను మోసం చేస్తున్నాడని, ఈశ్వరరావును తక్షణమే అరెస్ట్ చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గసభ్యుడు కొల్లి గంగునాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంపీడీవో కార్యాలయం ఎదుట సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం సూపరింటెండెంట్ భద్రీనాథ్‌కు వినతిపత్రం అందించారు.

అనుమానాస్పద స్థితిలో యువతి మృతి



మృతురాలు అనూష

పాలకొండ: నగపం చాయతీలోని గారమ్మ కాలనీలో నివాసం ఉంటున్న కూనబిల్లి అనూష(21) సోమవారం ఉదయం 10 గంటల సమయంలో ఇంట్లో ఉరివేసుకుని అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. ఈ ఘటనపై ఎస్సై శివప్రసాద్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. అనూషకు గడిచిన మే నెలలో వివాహం జరిగింది. ఆషాడం మాసంలో పుట్టింటికి వచ్చి ఇక్కడే ఉంటోంది. సోమవారం తండ్రి దుర్గారావు కూలి పనికి వెల్ల, తల్లి మార్కెట్‌కు వెళ్లారు. తల్లి మార్కెట్ నుంచి తిరిగి ఇంటికి వచ్చే సమయానికి కుమార్తె ఉరివేసుకున్నట్లు తల్లి ఫిర్యాదులో మృతురాలి తల్లి పేర్కొంది. ఈ మేరకు సంఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ఆస్పత్రికి తరలించామని, మంగళవారం రిపోర్టు వస్తుందని ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు.



కనకరావు(ఫైల్)

చెట్టుపై నుంచి జారిపడి యువకుడు..

భోగాపురం: భోగాపురం పంచాయతీ కొయ్యపేట గ్రామంలో చెట్టుపై నుంచి జారిపడి సోమవారం ఓ యువకుడు మృతిచెందాడు. భోగాపురం పంచాయతీ కొయ్యపేట గ్రామానికి చెందిన బాకి కనకరావు(32) పూల వ్యాపారం చేసుకుంటూ కుటుంబంతో జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గ్రామంలోని యాజమానుల పూలతోటల వద్దకు వెళ్లి పూలు కొనుగోలు చేసి వాటిని విశాఖపట్నం జిల్లా అనంతపురం గ్రామానికి తీసుకువెళ్లి అధిక ధరకు అమ్ముకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఒక యాజమాని తోటలో ఉన్న సంపంగి చెట్టు ఎక్కి పూలు కోస్తూ ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి జారి కిందకు పడిపోయాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే 108కు సమాచారం అందించారు. 108 సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య సూరమ్మతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని సుందరపేట సీహెచ్‌సీకి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై కృష్ణమూర్తి తెలిపారు.

మహిళ మృతదేహం లభ్యం

రాజాం సిటీ: మండల పరిధి గురవాం గ్రామ సమీపంలోని రేవళ్ల చెరువుకు వెళ్లే దారిలో మహిళ మృతదేహం లభ్యమైంది. సోమవారం అటుగా వెళ్లిన స్థానికులు దుర్వాసన రావడంతో మృతదేహం ఉన్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తొలుత గుర్తుతెలియని మహిళ మృతదేహంగా భావించారు. అనంతరం పరిసర ప్రాంతాలకు చెందిన వారు ఎవరైనా ఇటీవల తప్పిపోయినట్లు పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసులపై ఆరా తీశారు. గ్రామ సచివాలయ మహిళా కానిస్టేబుళ్లను అప్రమత్తం చేయడంతో మృతదేహాన్ని బూరాడ గ్రామానికి చెందిన పొగిరి ఈశ్వరమ్మ(51)గా గుర్తించి కుటుంబసభ్యుల వద్ద వివరాలు తెలుసుకున్నారు. ఆమెకు మతిస్థిమితం సరిగా ఉండకపోవడంతో గతంలో పలుమార్లు ఇంటి నుంచి వెళ్లిపోయి కొన్ని రోజుల తరువాత మళ్లీ ఇంటికి చేరేదని ఆమె సోదరుడు సూర్యనారాయణ తెలిపాడు. ఈ క్రమంలోనే గత నెల 27న ఇంటి నుంచి వెళ్లిపోయిందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేశామని ఎస్సై పి.నీలావతి తెలిపారు.



ఈశ్వరమ్మ మృతదేహం

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ అప్పారావు



విద్యార్థికి నగదు, పుస్తకాలు అందజేస్తున్న అప్పారావు

విజయనగరం ఫోర్ట్: విద్యార్థులు చక్కగా చదువుకుని తల్లిదండ్రులకు, పాఠశాలలకు గుర్తింపు తీసుకు రావాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. బొత్స రామ్మోహనరావు వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక తోటపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో సరస్వతి సేవా సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహిస్తే చదువులో రాణిస్తారని, ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అన్నారు. కార్యక్రమంలో మీసాల సత్యవేణి, బొత్స శ్రీను, బొత్స రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలే లక్ష్యం

నెల్లిమర్ల: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని ది జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ ఆర్.హరికేశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ నెల 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని బ్యాంకులో లాకర్ సదుపాయాన్ని తక్కువ ధరకే అందిస్తున్నట్లు తెలిపారు. ఏడాదికి రూ.590 ఉన్న లాకర్ సదుపాయాన్ని ఖాతాదారులకు రూ.295లకే అందిస్తున్నట్లు పేర్కొన్నారు. బ్యాంకు సిబ్బంది నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధిలోని పలు పాఠశాలలకు వెళ్లి అక్కడి సిబ్బందికి డిపాజిట్ల రేట్లు, వడ్డీరేట్లు, ఆర్‌డీ, ఎస్‌బీ అకౌంట్లపై అవగాహన కల్పించారు.

మృతదేహంతో నిరసన



మృతదేహంతో నిరసన తెలుపుతున్న ముస్లిం కుటుంబాలు

వేపాడ: మండలంలోని జాకేరు గ్రామంలో ముస్లింలకు శ్మశాన వాటిక స్థలం లేకపోవడంతో ఆదివారం ముస్లిం స్త్రీ మృతదేహంతో నిరసన తెలిపారు. గ్రామానికి చెందిన ముస్లింలకు శ్మశాన వాటికకు ప్రత్యేక స్థలం కేటాయించాలని కొన్నేళ్లుగా కోరుతున్నప్పటికీ కేటాయించలేదని ముస్లింలు ఈ సందర్భంగా వాపోయారు.

సోమవారం ముస్లిం మహిళ మృతదేహంతో ముస్లింలు నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తహసీల్దార్ దృష్టికి రావడంతో గ్రామ సర్పంచ్ బుద్దా చిన్నమ్మలు, అప్పలనాయుడు దంపతులు స్పందించి ముస్లిం పెద్దలతో సంప్రదింపులు నిర్వహించి రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. పాలమరశెట్టి జగ్గారావు కళ్లం సమీపంలో ముస్లింలకు ఐదు సెంట్ల భూమిని గుర్తించి శ్మశాన వాటికకు కేటాయిస్తామన్నారు. అలాగే కేటాయించిన స్థలంలో ఎంపీపీ లేదా పంచాయతీ నిధులతో ప్రహరీ నిర్మిస్తామని సర్పంచ్ దంపతులు చెప్పడంతో ముస్లిం పెద్దలు ఎస్‌కె యాకూబ్, ఎస్‌కె ఉస్మాన్, ఎస్‌కె అబ్దుల్ సమక్షంలో సమస్య పరిష్కారమైంది. దీంతో మృతిచెందిన ముస్లిం స్త్రీని శ్మశానవాటికకు కేటాయించిన స్థలంలో ఖననం చేశారు.

సాలూరు వాసికి రాష్ట్రపతి బంగారు పతకం



రాష్ట్రపతితో కూడిన విద్యార్థి బృందంలో ఉన్న జగన్

సాలూరు: పట్టణంలోని శ్రీనివాసనగర్ కాలనీకి చెందిన బీజీవీఎస్ జగన్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా బంగారు పతకం అందుకున్నారు. పురస్కార గ్రహీత జగన్ తండ్రి పట్టణంలోని కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ పూజారి నారాయణాచార్యులు ఈ మేరకు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జగన్ నేవీలో అసిస్టెంట్ కమాండెంట్ ఆఫీసర్‌గా చేరారు. బిలాస్‌పూర్ యూనివర్సిటీలో ఫార్మసీలో మాస్టర్స్ డిగ్రీలో గోల్డ్‌మెడల్ సాధించాడు. ఈ నెల 1న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్యఅతిథిగా పాల్గొన్న యూనివర్సిటీ పదవ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి చేతుల మీదుగా జగన్ గోల్డ్‌మెడల్ స్వీకరించాడు. తమ బిడ్డ దేశసేవలో, గొప్పస్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నామని తల్లిదండ్రులు నారాయణరావు, రాధలు ఈ సందర్భంగా అన్నారు.

వినతుల సత్వర పరిష్కారమే లక్ష్యం

- కలెక్టర్ నిషాంత్‌కుమార్



రాష్ట్రీయ పోషన్ మాహ్ బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్



వినికిడి యంత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ నిషాంత్‌కుమార్

పార్వతీపురం: స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను తక్షణం పరిష్కరించడమే లక్ష్యమని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిషాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలోకలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ఐటీడీఏ పీఓ సి.విష్ణు చరణ్‌లు ప్రజల నుంచి వ్యక్తిగత, సామాజిక అంశాలపై 90 అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి.జగన్నాథరావు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ పి. కిరణ్‌కుమార్, జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ఒ.ప్రభాకర రావు, డీపీఓ బి.సత్యనారాయణ, డీఈఓ ఎస్.ప్రేమ్‌కుమార్, జిల్లా ప్రణాళిక అధికారి పి.వీరరాజు, జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్ పాల్, ఐసీడీఎస్ పీడీ కె.విజయగౌరి తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి వినికిడి యంత్రం పంపిణీ

సాలూరు పట్టణానికి చెందిన వై.సన్యాసమ్మకు వినికిడి యంత్రాన్ని కలెక్టర్ నిషాంత్ కుమార్ సోమవారం అందజేశారు. గతవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వినికిడి యంత్రాన్ని ఇప్పించాలని కలెక్టర్‌ను ఆమె కోరింది. దీనిపై తక్షణం తగుచర్యలు తీసుకోవాలని విభిన్న ప్రతిభావంతుల శాఖను కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు విభిన్న ప్రతిభావంతుల శాఖ చర్యలు చేపట్టి రూ.3,500 విలువ చేసే వినికిడి యంత్రాన్ని కొనుగోలు చేసింది. దీంతో వారం రోజులు తిరక్కముందే కలెక్టర్ చేతులమీదుగా వినికిడి యంత్రం అందజేయడంతో అర్జీదారు సన్యాసమ్మ సంతోషం వెలిబుచ్చింది.



ఫిర్యాదులు స్వీకరించి సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ విక్రాంత్ పాటిల్

ఫిర్యాదులపై సత్వర న్యాయం

పార్వతీపురంటౌన్: స్పందన కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులపై సత్వర న్యాయం జరగాలని ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. ఈ మేరకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం నిర్వహించి ఫిర్యాదుదారుల నుంచి అర్జీలను స్వీకరించి, బాధితులతో ముఖాముఖీ మాట్లాడి సమస్యలను తెలుసుకుని, పరిశీలించారు. వేధింపులు, కుటుంబ కలహాలు, సివిల్ తగాదాలు, ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఎస్పీ ఫోన్‌లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్బీ సీఐ, సీహెచ్ లక్ష్మణరావు, డీసీఆర్‌బీ సీఐ ఎన్.వీ ప్రభాకర్ రావు, ఎస్సై పాపారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపసర్పంచ్‌గా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి విజయం



ఉపసర్పంచ్‌గా ఎన్నికైన గంగమ్మకు నియామక పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారులు

పాచిపెంట: మండలంలోని మాతుమూరు పంచాయతీలో ఉప సర్పంచ్ ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల అధికారులు సోమవారం ఎన్నిక నిర్వహించారు. ఎన్నికలో స్థానిక సర్పంచ్ బోను ఉషారాణి నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి దళాయి గంగమ్మను ఉపసర్పంచ్‌గా వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపసర్పంచ్‌గా ఎన్నికైన గంగమ్మకు సర్పంచ్ ఉషారాణి, ఎంపీటీసీ రొంగలి మోహన రవణి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గొట్టాపు ముత్యాలు నాయుడు, తదితరులు అభినందనలు తెలియజేశారు.

కోడిగుడ్ల ధరలు

హోల్‌సేల్ ధరలు	(100 గుడ్లు)
విశాఖపట్నం	రూ. 475.00
విజయనగరం	రూ. 479.00
శ్రీకాకుళం	రూ. 479.00

బులియన్

విశాఖపట్నం	
బంగారం(24సి. 10గ్రా.)	60,380-00
బంగారం(22సి. 10గ్రా.)	55,350-00
వెండి (కిలో)	80,000-00

చికెన్

బ్రాయిలర్

లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
₹148	₹266	₹ 276